

కథ

# నష్టం

ఆలిపాక ప్రభాకర్



గడియారం ఎనిమిది గంటలు సూచిస్తోంది... బ్యాగ్‌లో బుక్స్ సర్దుకుని వాచ్ వైపు చూసిన నవ్యలో కంగారు పెరిగింది. ''మమ్మీ కాలేజీకి టైమయ్యింది వెళ్లొస్తా...'' అని అరుస్తూ గుమ్మం దాటబోతున్న నవ్యకు.. 'నవ్యా.... ఒక్క నిముషం..' అన్న సునంద మాటలు వినపడేసరికి ఏంటమ్మా అంటూ నవ్య వెనక్కి తిరిగింది.




ఎదురుగా వున్న తల్లి సునంద తనను కాలేజీకి ఈరోజు ఎందుకు వెళ్లద్దంటుందో అర్థంకాలేదు.

"అబ్బా..! ఎందుకో చెప్పమ్మా టైమవుతుంది. నువ్విక్కడ లేటు చేస్తే అక్కడ బస్సులు దొరకవు."

కాస్తంత విసుగ్గా అన్న నవ్యకు తరువాత తల్లి నోటి వెంట వచ్చిన మాటలు విని మదిలో ఒక్కసారిగా ప్రకంపనలు మొదలయ్యాయి. పల్స్ వేగం పెరిగింది. దావానలంలా శరీరాన్నంతా వ్యాపించిన అభద్రతా భావం ఇప్పుడు మనసుని కూడా ముసిరేసింది...

రూమ్‌లో డల్‌గా కూర్చుని ఆలోచిస్తున్న నవ్య తనకు పెళ్లిచూపులు అన్న విషయమే జీర్ణించుకోలేకపోతోంది. ఈ విషయం ఆదిత్యకి చెప్పాలని మరోసారి ఫోన్ ట్రై చేసింది. "అవుటాఫ్ కాలింగ్ ఏరియా" అన్న వాయిస్ విని విని విసుగొచ్చింది. ఇక ఈ రోజుతో తన జీవితం చేయిదాటిపోతుందని తెల్సి మౌనంగా రోదించింది.

"వచ్చే అబ్బాయికి తన విషయం చెప్పి ఈ పెళ్లి తనకిష్టం లేదని చెప్తే... అమ్మో వాళ్ల ముందు మమ్మీ డాడీ పరువుపోతుంది...తలొంచుకొని కూర్చుంటే...తప్పకుండా తాళి కట్టించుకోవల్సిందే...? ఏం చేయాలి...." అన్న ఆలోచనల నుండి తేరుకొని కనీసం పెళ్లి చూపుల విషయం ప్రియకి చెపితే ఏదైనా ఐడియా ఇస్తుందని అనుకుని ధైర్యంగా బయటకెళ్లేందుకు గుమ్మం వైపు అడుగేయబోయింది....'' ఈ ఒక్కరోజు ఇంట్లోనే వుండు బయటకెళ్లొద్దు'' ఉదయమే తల్లి అన్న మాటలు గుర్తుకొచ్చేసరికి ఆ ధైర్యం చేయలేకపోయింది...

అప్పుడే పదిన్నర అయిపోయింది....పదకొండు గంటలకు పెళ్లి వారొస్తున్నారు. నవ్య ఇంకా ఆలాగే పడుకొని వుంది.... కళ్లు వర్షం నీళ్లతో నిండిన చెరువుల్లా వున్నాయి. గట్లు తెగిన నీటి ప్రవాహంలా ఉధృతంగా ఎగిసిపడుతున్నట్లు కన్నీళ్లు చెక్కిళ్లపై నుండి జాలువారి ఆవేదనను బయటపెడుతున్నాయి.

తనని కూతురిలా కాకుండా మంచి ఫ్రెండ్‌లా చూసుకునే తల్లి సైతం తను కాలేజీకి వెళ్లేంత వరకూ పెళ్లి చూపుల విషయాన్ని రహస్యంగా ఉంచడాన్ని జీర్ణించకోలేకపోతుంది నవ్య...!

మనసు నిండా ఆలోచనల దొంతర్లుగా దొర్లుతున్నాయి. ఏం చేయాలో తెలియని పరిస్థితి. తన జీవితానికి సంబంధించిన విషయంలో తన ఇష్టాఇష్టాలకు విలువ లేకుండా తల్లితండ్రులు తమకు ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడం, వాళ్లకు నచ్చిన నిర్ణయాలు తీసుకోవడం నవ్యకు మరింత కోపం తెప్పించింది. కోపాన్ని ఎవరిపై ప్రదర్శించాలో తెలియక అలంకారం కోసం తెచ్చిన పువ్వుల్ని ఆక్రోశంగా చిదిమేస్తూ దూరంగా విసిరికొడుతోంది.

మళ్లీ మొబైల్ అందుకొని డయల్ చేసింది. 'మీరు డయల్ చేసిన నెంబర్ ప్రస్తుతం అందుబాటులో లేదు' అన్న సమాధానం విన్పించింది. చికాకుతో సెల్ బెడ్‌పై పడేసింది. ఇంతలో అక్కడికొచ్చిన సునంద నవ్య ఇంకా తయారుకాలేదని కేకలేసింది...

"పెళ్లిచూపులంటే ఏంటా నిర్లక్ష్యం? బొత్తిగా పేరెంట్స్ మాటలకు విలువివ్వని పిల్లలవుతున్నారు.... పెళ్లి చేసుకోక పోవడానికి కారణాలేంటట...! అమెరికా సంబంధం..సాఫ్ట్‌వేర్ కుర్రాడు. లక్షల్లో జీతం...అందగాడు...పైగా ఏరికోరి నిన్నే చేసుకుంటానంటూ వస్తున్నాడు...ఇంతకంటే ఏం కావాలే'' అంటూ నవ్యను కన్విన్స్ చేయడానికి ప్రయత్నించింది.

"మమ్మీ...పెళ్లికేం తొందరొచ్చింది. కనీసం డిగ్రీ కూడా పూర్తి కాలేదు. ఈ ఒక్క సంవత్సరం నన్నొదిలేయ్ మమ్మీ ప్లీజ్..." ఏడుస్తూ రిక్వెస్ట్‌గా అడిగింది....

బీరువాలోంచి బట్టలు తీసి ఇస్తూ.."నేను పదిహేను సంవత్సరాలకే తల్లినయ్యాను. పదవతరగతి పరీక్షలు రాసి రిజల్ట్ కూడా చూడకుండానే పెళ్లి పీటలమీద కూర్చున్నాను. ఇలా వితండ వాదం చేయలేదు తెల్సా...!'' ఇక కబుర్లాపి వెంటనే తయారవ్వు. వాళ్లొస్తే మళ్లీ తొందరపెడతారు... స్వీట్స్ కోసం వెళ్లిన మీ డాడీ కూడా ఇంకా రాలేదు. ఏంటో... ఇంట్లో పనులంటే అందరికీ నిర్లక్ష్యమే... ''అంటూ సునంద వెళ్లిపోతూ వెనక్కి వచ్చి బెడ్‌పై వున్న సెల్‌ఫోన్ తీసుకుని హాల్లోకి వెళ్లిపోయింది...

ఫోన్ పట్టుకుని వెళ్లిపోతుందని ఊహించని నవ్య షాకయింది...

"నిన్నటి వరకూ నువ్విలా లేవే...! ఫ్రెండ్లీగా వుండే మా మమ్మీవేనా నువ్వు...సాఫ్ట్‌వేర్ కుర్రాళ్ల

అమెరికాలోనే కాదు... ఇక్కడ కూడా బోలెడు మంది వున్నారు. నాకేం తక్కువ...నన్నెవరయినా ఇష్టపడతారు...అందమైన అమ్మాయిలు దొరక్క అబ్బాయిలు ఎంత కష్టపడుతున్నారో తెల్సా...పుడితే పేదింట్లోనయినా పుట్టాలి... లేకపోతే బాగా డబ్బున్న ఇంట్లోనయినా పుట్టాలి...మధ్యస్తంగా ఆలోచించే మీలాంటి మధ్యతరగతి ఇంట్లో పుట్ట కూడదు...'' అంటూ మమ్మీని అడగాల్సిన మాటలన్నీ ఆమె వెళ్లిపోయిన తరువాత నవ్య ఒక్కర్తే మాట్లాడుకుంది...

''తొందరగా తయారవ్వు అన్న సునంద మాట విని మంచంపై వున్న చీరను అయిష్టంగా అందుకుంది.

★★★

''మా బంధువుల పెళ్లి డివిడిలో మీ నవ్యను చూసాడట.... ఆ అమ్మాయెవరు? ఎక్కడుంటారు... అని వివరాలడిగి పట్టుబట్టి మరీ పెళ్లి చూపుల వరకూ తీసుకొచ్చాడు. మా అబ్బాయి గురించి చెప్పుకోవడం కాదు గానీ మీ అమ్మాయికి తగ్గ అబ్బాయి. అదృష్టమంతా మీ అమ్మాయిదే'' అంటూ పెళ్లికొడుకు తండ్రి చాలా గొప్పగా చెపుతున్నాడు. అతని భార్య, కూతురు కూడా పెళ్లికొడుకు గురించి చెప్పిందే చెపుతూ కాస్త విసుగు తెప్పిస్తున్నారు. చిరకానిపించినా చిరునవ్వుతో వాళ్లు చెప్పినదానికల్లా ''ఊ'కొడుతూ వింటున్నాడు నవ్య తండ్రి చంద్రశేఖర్....

సునంద మాత్రం వచ్చిన పెళ్లి వాళ్లకి ఏర్పాట్లు చేయడంలో బిజీబిజీగా వుంది.

కనుకొలకలను దాటి ప్రవహిస్తున్న ధారలు నవ్య చెక్కిలి పై ఇంకా కదలాడుతూనే వున్నాయి.

''నవ్యా...కంగ్రాచ్యులేషన్స్..'' అంటూ రూమ్‌లోకి వచ్చిన నవ్య మామయ్య కూతురు కావ్యకు ఆమె పరిస్థితి అర్థమయింది... ఎంతో ఉత్సాహంగా తలుపు తోసుకొచ్చిన కావ్య నవ్య దగ్గరకెళ్లి ఓదార్పుగా ఈ పెళ్లెందుకు ఇష్టం లేదు... సుతారంగా అడిగింది.

''వాళ్ల కాలం వేరు... ఇప్పటి కాలం వేరు.... మమ్మీకి పదిహేనేళ్లకే పెళ్లి చేసుకుందని మనమూ చేసుకుంటామా? నాకు ఎన్నో ఆశలున్నాయి. ఎన్నో కోరికలున్నాయి. ఈ రోజు పెళ్లిచూపులు, రేపు ఎంగేజ్‌మెంట్.. ఎల్లుండి పెళ్లి తరువాత అమెరికా ప్రయాణం... అసలేమనుకుంటున్నారు? అమ్మాయిలు ఆటవస్తువుల్లా కనిపిస్తున్నారా? ముక్కు మొహం తెలియని వ్యక్తి వెంట ఒక్కర్తినే అమెరికా పంపేయడానికి వీళ్లకసలు మనసుందా?'' ఉబికి వస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ తన ఆవేదన అంతా వ్యక్త పరుస్తోంది.

అమ్మాయిని తీసుకురా..కావ్యా...అన్న చంద్రశేఖర్ మాట ఇలా బయటకొచ్చిందో లేదో అంతే హడావుడిగా సునంద బెడ్‌రూంలోకి వచ్చింది.

''ముందా ఏడుపాపి కళ్లు తుడుచుకొని హాల్లోకి నవ్వు మొహంతో తగలడు. కోపంగా అరిచింది సునంద.

కళ్లు తుడుచుకుంటూ 'అది కాదు అమ్మా...'మరోసారి తల్లిని రిక్వెస్ట్ చేస్తున్న నవ్యకు చేతులు జోడించింది సునంద.

''నీకు దణ్ణం పెడతాను. మా పరువు కాపాడు'' అంది.

ఊహించని హఠాత్పరిణామానికి నవ్యలో దుఃఖం ఆవేశం పొంగిపొర్లుతున్నాతయి...

''ఎవరు చచ్చారని అంతలా ఏడుస్తున్నావ్... ఎవరూ చావకూడదు అనుకుంటే ముందు నవ్వుతూ హాల్లోకి రా'' అంటూ సీరియస్‌గా వెళ్లిపోయింది సునంద..

తల్లిలో ఎప్పుడూ చూడని కాఠిన్యాన్ని నవ్య ఈ రోజే చూస్తోంది.

అందరి మొహల్లోనూ ఆనందం తాండవిస్తోంది. దాదాపుగా సంబంధం ఖాయమైంది. అందరూ హ్యాపీగా వున్నారు. ఒక్క నవ్య తప్ప...! నవ్యను అంతకు ముందు వీడియోలోనే చూసిన పెళ్లివాళ్లు ఇప్పుడు ప్రత్యక్షంగా చూసి ఇంత అందమైన కోడలు వస్తోందని ఉప్పొంగిపోయి కట్నం కూడా వద్దన్నారు.

అమ్మాయి నచ్చడం ఒక ఎత్తయితే కట్నం వద్దనడం మరొక ఆనందం... సునంద మొహం సంతోషంతో వెలిగిపోతోంది.

తన్నుకు వస్తున్న ఏడుపును ఆపేందుకు ప్రయత్నిస్తున్న నవ్యను గమనించిన పెళ్లికొడుకు శ్రీకర్ మీతో ఒక్క నిమిషం మాట్లాడాలి... అని అడిగాడు.

''రేపు ఒకటి కాబోయే వాళ్లకి ఒక నిమిషం హద్దేందుకు? మీకు ఇష్టం వచ్చినంత సేపు మాట్లాడుకోండి'' అందరూ హాయిగా నవ్వుకున్నారు.

పెళ్లికొడుకు ఏమడుగుతాడోనని నవ్య తలుపు పట్టుకుని టెన్షన్ టెన్షన్‌గా చూస్తోంది. బెడ్ రూంలో వున్న విన్ బెల్స్ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ సవ్వడి చేస్తున్నాయి.

''ఈ పెళ్లి నీకిష్టమేనా...''నెమ్మదిగా ధ్వనించింది శ్రీకర్ గొంతు.

ఒక్కసారిగా ఉలిక్కి పడింది నవ్య. ఏం చెప్పాలో అర్థంకాక మౌనంగా అతన్ని చూస్తూండిపోయింది.

''ఊహూ మౌనం సమాధానం కాదు. పెళ్లిచూపుల్లో అమ్మాయిని అడగాల్సింది అబ్బాయి నచ్చాడా? అని కాదు. ఈ పెళ్లి నీకిష్టమేనా? అని. నీ తల్లిదండ్రులకు గౌరవమిచ్చి ఈ పెళ్లి చూపుల్లో బలవంతంగా కూర్చున్నావు అవునా...కాదా... ప్లీజ్ చెప్పు... ఇప్పుడు కూడా మౌనంగా వుంటే చేయిదాటిపోయిన తరువాత నీ జీవితాన్ని తిరిగి వ్వలేను చెప్పు నవ్య'' సున్నితంగా అడిగాడు.

శ్రీకర్ సంస్కారానికి చలించిన నవ్య నెమ్మదిగా పెదవి విప్పింది... ''నాకీ పెళ్లి ఇష్టం లేదు. ఉదయం కాలేజీకి వెళుతున్న నన్ను సడెన్‌గా ఆపి, మమ్మీ పెళ్లి గురించి చెప్పింది. నన్నర్థం చేసుకున్న వాళ్లెవరూ ఈ ఇంట్లో లేరు'' అంటూ మళ్లీ ఏడపందుకుంది.

''ఇంకా ఏం కాలేదుగా...అంతా నువ్వనుకున్నట్లే జరుగుతుంది. అసలీ పెళ్లి ఎందుకు ఇష్టం లేదో చెప్పు'' ఆమెను సముదాయిస్తూ అడిగాడు...

''కాలేజీలో ఆదిత్య అనే అబ్బాయిని లవ్ చేసాను. ఈ విషయం పేరెంట్స్‌కి ఎలా చెప్పాలో తెలియడం లేదు. అయినా పెళ్లికేం తొందర? చదువుతుంది డిగ్రీ సెకండియరే కదా? ఇంకో సంవత్సరం ఆగి మా లవ్ విషయం చెప్పాలనుకున్నాను. ఇలా జరుగుతుందనుకోలేదు'' వెక్కి వెక్కి


కాకమ్మ కబుర్లకు కడుదూరం!
విలువలున్న వివాహాల చరిత్ర కాకతీయ సొంతం

ఆకుపచ్చని తోరణం... పసుపు పచ్చని గడప... 'కాకతీయ' తెచ్చిన పెళ్ళి మండపం... 3 దశాబ్దాలుగా... 4 రాష్ట్రాల్లో.... 30 నగరాలలో.... చక్కని పెళ్లికి.... చిరకాల అనుబంధానికి... కాకతీయ మ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్. నేడే మీ సమీప బ్రాంచ్‌ను సందర్శించండి. మీ కలల భాగస్వామిని కలుసుకోండి.


శ్రీమతి & శ్రీ చిరంజీవి యలమంచిలి

కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073.
ఫోన్ : 040-2374 7777, 09396 999 999


FREE online registration & Free search

AN ISO 9001:2000 ORGANISATION

www.kaakateeya.com www.telugumarriages.com www.kannadamarriages.com www.tamilmarriages.com

www.kaakateeya.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | టి. నగర్ | 093400 99993 |
| ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | 099855 47475 | తాంబరం | 093400 99993 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | బెంగుళూరు | 093429 39345 |
| విజయవాడ | 093922 92939 | జయానగర్ | 093429 39343 |
| గుంటూరు | 098485 35375 | మైసూరు | 093429 39342 |
| తెనాలి | 098480 31931 | కోయంబత్తూరు | 093457 94668 |
| విశాఖపట్నం | 098481 63833 | సేలం | 093855 99066 |
| రాజమండ్రి | 098485 35377 | మధురై | 093603 35233 |
| కాకినాడ | 098483 37378 | వెల్లూర్ | 093449 94400 |
| ఖమ్మం | 093470 59988 | తిరుచి | 098428 01111 |
| ఒంగోలు | 098487 11223 | పాండిచ్చేరి | 098421 27777 |
| నెల్లూరు | 098481 97222 | ఈరోడ్ | 093855 99011 |
| తిరుపతి | 098485 35378 | అనంతపూర్ | 093460 09348 |
| కర్నూల్ | 093900 33815 | | |




ఏడుస్తోంది.

''రియల్లీ వెరీ వెరీ సారీ... ఈ పరిస్థితి రావడానికి కారణం నేను. మనకి నచ్చగానే సరిపోతుందా? ఎదుటి వాళ్ల ఇష్టా ఇష్టాలతో సంబంధం లేదా? ఎందుకిలా ఇడియట్‌లా బిహేవ్ చేసాను. హూ...! తప్పంతా నాదే. బలవంతంగా నీకు తాళి కట్టేంత మూర్ఖుణ్ని మాత్రం కాదు'' నవ్యను వూరడిస్తూ ఆమెకి ధైర్యం చెప్పాడు.

నవ్య పెదాలపై చిన్నగా చిరునవ్వు తొణికిసలాడింది. శ్రీకర్ వైపుకృతజ్ఞతాభావంతో చూసింది.

ఇద్దరూ కలిసి హాల్లోకి వచ్చారు. ఇరు కుటుంబాలు వాళ్ల కుటుంబాల గురించి పిచ్చాపాటిగా మాట్లాడుకుంటున్నారు. అందరి ముఖాల్లోనూ ఆనందం ప్రస్ఫుటం అవుతోంది. ఇద్దరూ నడిచి వస్తోంటే ఈడుజోడు బాగా కుదిరిందని మురిసిపోతున్నారు.... అయితే వారి ఆనందం ఎంతో సేపు నిలవలేదు. ఈ పెళ్లి జరగడం లేదని శ్రీకర్ చెప్పిన మాటతో అందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఒకరి మొహాలు ఒకరు చూసుకుని ఏం జరిగిందన్నట్లు అందరూ శ్రీకర్ వైపు చూసారు.

సునంద మాత్రం నవ్య వైపు కొరకొర చూస్తోంది.

అవును... ఈ పెళ్లి జరగడంలేదు. అని మరోసారి శ్రీకర్ స్పష్టం చెయ్యడంతో సునంద కల్పించుకొని ఏదో చెప్పబోయింది.

''ఆగండాంటీ... ఇందులో నవ్య తప్పేమి లేదు. ఎన్నో కలలు కంటున్న వాళ్ల జీవితాలను నాలాంటి అమెరికా పెళ్లి కొడుకులు పెళ్లి పేరుతో చిదిమేస్తుంటే చాలా బాధగా వుంది. వచ్చే అబ్బాయి గురించి అర్థం చేసుకునే సమయమిస్తున్నారా అమ్మాయిలకి.. వారం పదిహేనురోజుల్లో మొత్తం పెళ్లి తతంగం అంతా పూర్తయి అమెరికా వెళ్లిపోవాలి. ఏంటి అన్యాయం? మీ పెద్దరికానికి గౌరవమిచ్చే మీ అమ్మాయి పెళ్లిచూపుల్లో కూర్చుంది. మీరు గమనించారా..! పిల్లలు పెద్దల అడుగుజాడల్లోనే నడవాలనుకుంటారేతప్ప..! వాళ్ల ఇష్టాయిష్టాలను మీరెందుకు గమనించరు. ఈ రోజు ఈ పెళ్లికి నేనొప్పుకుంటే నవ్య నా భార్య అవుతుంది. కానీ జీవితాంతం తానూహించుకున్న జీవితాన్ని మిస్ చేసుకుని నా మిసెస్‌గా వుంటుంది. నా భార్య మనసులో నేనే వుండాలి తప్ప వేరే జీవితం వుండకూడదు.'' శ్రీకర్ ఆవేశంగా చెప్పాడు.

అందరూ అతని వైపు కనురెప్పలు వేయకుండా అలానే చూస్తున్నారు. ఊపిరి బిగపట్టి నెమ్మదిగా వదులుతూ శ్రీకర్ మళ్లీ మొదలుపెట్టాడు.

''నవ్య కన్నీళ్లు నన్ను ఆలోచింపజేసాయి. నేను మనిషినే. నాకూ కోరికలుంటాయి...కానీ అవి మరొకరికి కష్టంగా పరిణమించకూడదు. అర్జంట్ పెళ్లి కోసం ఆగమేఘాల మీద ఇండియా వస్తున్న నాలాంటి పెళ్లి కొడుకులందరూ ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం వుంది. పెళ్లి చేసుకోబోయే అమ్మాయి ఇష్టాన్ని తెలుసుకోవాలి. పేరెంట్స్ ఒప్పుకోవడంతో అంతా అయిపోయిందనుకుంటే ఆమె జీవితాన్ని కాలరాసిన వారమవుతాం. ఇష్టంలేని పెళ్లిని ఏ అమ్మాయి దాచలేదు. దయచేసి మీరు కూడా పిల్లల ఇష్టాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించండి. మీ చేతులారా మీ పిల్లల భవిష్యత్‌ని మీరే నాశనం చేయకండి...ప్లీజ్'' అంటూ రెండు చేతులూ జోడించాడు.

సునందను అమాంతంగా పట్టుకొని చిన్నపిల్లలా ఏడవడం మొదలుపెట్టింది నవ్య...

నవ్య పరిస్థితి చూసిన సునంద ఒక్కసారిగా చలించిపోయింది. ''పెద్దవాళ్లకి వయసుతో పాటు అహం కూడా పెరుగుతుందమ్మా. ఆ అహమే నన్నిలా కఠినంగా బిహేవ్ చేసేటట్లు చేసింది. సారీరా... తల్లీ... అంటూ దగ్గరకు తీసుకొని నుదుటిపై ముద్దు పెడుతూ.. నీకు నచ్చేటట్లు అన్నీ జరుగుతాయి'' అంటూ కళ్ల నుంచి వస్తున్న కన్నీటిని తుడుచుకుంది.

అందరూ అలా చూస్తుండిపోయారు. తేరుకున్నాక ఒకరికొకరు సారీలు చెప్పుకున్నారు. ★